# జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**◆కలెక్టర్లకు ఆదేశాలిచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్**





విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, పాల్గొన్న కలెక్టర్లు, తదితరులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** ఈనెల 16 నుండి 18 వరకు నిర్వహించనున్న తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను అన్ని జిల్లా కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ ఆదేశించారు. వజ్రోత్సవాల నిర్వహణపై బుధవారం ఆయన రాష్ట్ర డిజిపి మహేందర్‌రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వజ్రోత్సవాల నిర్వహణపై ప్రభుత్వం రెండు జిఓలు జారీ చేసిందన్నారు. 16వ తేదీన జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించాల న్నారు. వారందరికి అవసరమైన భోజనంతో పాటు సదుపాయాలు కల్పించాలన్నారు. అదే విధంగా 17న ఉదయం 9గం.లకు జాతీయ పతాకావిష్కరణ చేపట్టాలన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డిజిపి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ 16వ తేదీ నాటి ర్యాలీ, 17న అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా అధికార యంత్రాంగం పోలీసులకు సహకరించాలని కోరారు. కలెక్టర్ వెంకట్రావు, జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

**నాగర్‌కర్నూల్ రూరల్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం ఉదయం హైద్రాబాద్ నుండి విడియో కాన్ఫరెన్స్ ద్వారా జాతీయ సమైక్యత వజ్రోత్సవాల నిర్వహణపై సమీక్ష నిర్వహించి నిర్వహణపై పలు సూచనలు చేశారు. 15వ తేదీ నుండి 18 వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలపై త్రివర్ణ పతాకం, రంగు రంగుల విద్యుత్ లైట్లు వేయించే విధంగా చూడాలని సూచించారు. 16వ తేదీన జరిగే ర్యాలీ అన్ని నియోజకవర్గాల్లో పకడ్బందీగా ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. 17వ తేదీన జిల్లా కేంద్రాల్లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని అదేరోజు ఉదయం జిల్లాలోని గిరిజన ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ఎస్‌హెచ్‌జి మహిళలను బస్సుల ద్వారాఎలాంటి అసౌకర్యం కలగకుండా హైదరాబాద్ ఎన్‌టిఆర్ స్టేడియం గ్రౌండ్‌కు మధ్యాహ్నం 1 గం.లలోపు చేరుకునే విధంగా చూడాలన్నారు. 18వ తేదీన జిల్లా కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ 16వ తేదీన జిల్లాలోని 4 నియోజకవర్గాల మున్సిపాలిటీల్లో ఒక్కో మున్సిపాలిటీలో 15 వేల మందితో ర్యాలీ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్లు వెల్లడించారు. ఈర్యాలీలో నియోజకవర్గ శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు ఆయా నియోజకవర్గ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు. నాగర్ కర్నూల్ పట్టణంలో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ ప్రాంగణంలో జమయ్యే జిల్లా పరిషత్ మైదానం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడే సమావేశం నిర్వహించి వచ్చిన జనాలకు అక్కడ, సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో భోజనాలు ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలో కొత్త బస్టాండ్ నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, భోజనాలు ఎన్టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొల్లాపూర్‌కు సంబంధించి మాధవస్వామి దేవాలయం నుండి ర్యాలీ ప్రారంభమై జాఫర్ స్టేడియం వరకు ఉంటుందని అక్కడే జనాలకు భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కల్వకుర్తిలో జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి ఏఎంసి కల్వకుర్తి వరకు ర్యాలీ నిర్వహించి అక్కడే భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 17వ తేదీన ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొనే జాతీయ పతాకా విష్కరణ కార్యక్రమాన్ని స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లోఘనంగా నిర్వహించుకునేందుకుచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేరోజు ఉదయం 8 గం.లకు జిల్లాలోని 20 మండలాలు, మున్సిపాలిటీల నుండి బస్సులు ఏర్పాటు చేసి గిరిజన ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, మహిళా సంఘాల ప్రతినిధులను హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందన్నారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి బస్సులో ఎంపిడిఓలను లైజనింగ్ ఆఫీసర్‌గాను, ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను నియ మించడం జరిగిందన్నారు. మంచినీరు, అల్పాహారం, మధ్యాహ్న భోజనాలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 18వ తేదీన నాగర్‌కర్నూల్ పట్టణంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకునేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే అందరు జిల్లా అధికారులకు, ఆర్డీఓలకు, మున్సిపల్ కమిషనర్లను బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ నుండి డిజిపి మహేందర్‌రెడ్డి, వివిధ శాఖల ప్రత్యేక కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రెటరీలు, జిల్లా నుండి ఎస్పీ జె. మనోహర్, అదనపు కలెక్టర్ మనుచౌదరి మోతిలాల్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**గద్వాల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** జిల్లాలో తెలంగాణ ప్రభుత్వ ఆద్వర్యంలో నిర్వహించే జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ వీడియో కాన్ఫిరెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి ఆయన రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి మూడు రోజులపాటు నిర్వహించే జాతీయ సమైక్యత వజ్రోత్సవాల నిర్వాహణపై జిల్లా కలెక్టర్ పోలీస్ అధికారులతో వీడియో కాన్పరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ సోమేష్‌కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో ఈ నెల 16, 18 వరకు వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని 16న ప్రతి నియోజ వర్గంలో నిర్వహించే ర్యాలీ రూట్ మ్యాప్ తయారుచేయాలని సూచించారు. అలాగే నియోజవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే ప్రజాప్రతినిధుల సహకారంతో 15వేల మందితో భారీ ర్యాలీ సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. హజరైవారికి భోజన వసతులు కల్పించాలని మండలాల వారిగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. 17న జిల్లా కేంద్రంలో ముఖ్యఅతిథిచే జాతీయ పతాకం ఆవిష్కర కార్యక్రమం నిర్వహించాలన్నారు. అంతేకాక హైదరాబాద్‌లో జరిగే ఆదివాసి, బంజార భవనాల ప్రారంభ కార్యక్రమానికి జిల్లాకు కేటాయించిన లక్ష్యం మేరకు గిరిజనలను తరలించాలని బస్సులు భోజనం సౌకర్యం ఏర్పాటు చేసేందుకు నిధులు విడుదల చేస్తామని తెలిపారు. సెప్టెంబర్ 18న జిల్లా కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు, కళాకారులను, సాతంత్ర్య సమరయోద్యులను సన్మానం చేయాలని అలాగే జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన భవనాలకు లైటింగ్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. వీడియో కాన్పరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ.. జిల్లాలో 16,17,18 మూడు రోజులపాటు జరిగే వజ్రోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా నుండి మూడు బస్సులో ఎస్టీ ప్రజాప్రతినిధులు ఉద్యోగులు అందరు హైదరాబాద్ తరలి వెళ్లెందుకు ఏర్పాటు చేస్తున్నామని ర్యాలీ, భోజనాల ఏర్పాట్లు కూడా చేపట్టామని సిఎస్‌కు వివరించారు. వీడియో కాన్పరెన్స్‌లో జిల్లా ఎస్పీ రంజన్ రతన్ కుమార్, ఆర్డీఓ రాములు, జెడ్పిసిఈఓ విజయ్‌నాయక్ ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# మాత్రల పంపిణీకి సర్వం సిద్ధం

- ◆14వేల ఐదొందల మంది పిల్లలకు అల్‌ఫండజోల్ మాత్రలు
- ◆129 కేంద్రాలు, విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలలో ఏర్పాట్లు
- ◆నేడు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



భూత్పూర్ పట్టణంలోని ఠాగూర్ మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ గొడుగు వెంకటయ్యకు మాత్రలు అందజేస్తున్న ఎఎన్‌ఎం యాదమ్మ

**భూత్పూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** గురువా రం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని భూత్పూర్ పట్టణ, రూరల్ ప్రాంతాలలో ఒకటి నుంచి 19ఏళ్ల పిల్లల్లో నులిపురుగులకు తావివ్వకుండా అల్‌ఫండజోల్ మాత్రలను పంపిణీ చేసేందుకు భూత్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారులు, సిబ్బంధి భారీ ఏర్పాట్లు చేశారు. భూత్పూర్ పట్టణ, రూరల్ ప్రాంతాలలో దాదాపు 14వేల ఐదొందల మంది 1-19ఏళ్ల వయస్సులో ఉన్న పిల్లలకు మాత్రలను నమిలి మింగించేందుకు 129కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, గురుకుల విద్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఐటిఐ విద్యాసంస్థలలో కేంద్రాలను ఏర్పాటు చేశారు. పీహెచ్‌సీలతో పాటు ఆరోగ్య ఉపకేంద్రాల ఎఎన్‌ఎంలు, స్టాఫ్ నర్సులు, అంగన్‌వాడీ కేంద్రాలలో పని చేసే ఆయాలు, ఆశవర్కర్లను వినియోగిస్తున్నారు. 15న మధ్యాహ్నం భోజనానంతరం మాత్రలను చిన్నారుల చేత నమిలి మింగించేందుకు ఇప్పటికే అన్ని పాఠశాలలు, కళాశాలలు, గురుకుల విద్యాలయాలు, ఐటీఐ విద్యాసంస్థల యాజమాన్యాలకు, ఆయా నిర్వాహకులకు మాత్రలను పంపిణీ చేశారు. ఆయా విద్యాసంస్థల పిల్లల లెక్కను బట్టి 90మాత్రలుండే అల్‌ఫండజోల్ డబ్బా(ప్యాక్)లను పంపిణీ చేశారు.

**ప్రతి పిల్లవాడిచేత మాత్రను మింగించాలి : సీహెచ్‌ఓ బొర్ర రామయ్య..** పిల్లల్లో నులిపురుగుల(నట్టల)ను పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృతనిశ్చయంతో ఉన్నాయని, ఇందులో భాగంగానే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని ఏటా సెప్టెంబర్ 15న నిర్వహిస్తూ అల్‌ఫండజోల్ మాత్రలు ప్రభుత్వాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నాయని భూత్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బొర్ర రామయ్య తెలిపారు. మాత్రల పంపిణీ విస్తృతఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఒకటి నుంచి 19ఏళ్ల వయస్సున్న పిల్లలు, యువకులు ఎవరైన 15న అందుబాటులో లేకుండా మరో రోజు మాత్రలను నమిలి మింగించే ప్రయత్నం చేయాల్సిన అవసర ముందని రామయ్య పేర్కొన్నారు. నులిపురుగులున్న పిల్లలు పోషకాహార లోపం, రక్తహీనతతో అలసిపోతుంటారని, శారీరక, మానసిక అభివద్ధిలో పిల్లలు మందకొడిగా ఉంటారని సీహెచ్‌ఓ తెలిపారు. మాత్రలను నమిలిమింగాలని, గొంతులో ఇరుక్కోకుండా వెంటనే పరిశుభ్రమైన మంచినీటిని తాగాలని, కడుపులో నులిపురుగులున్న పిల్లల్లో మాత్రలు మింగిన వెంటనే వికారం, కడుపులో తిప్పుట, వాంతులు, విరేచనాలు వస్తాయి. కంగారు పడాల్సిన అవసరం లేదు. అలాంటి వారికి మాత్రలు పనిచేస్తున్నాయని అనుకోవాలి. నులిపురుగులు కడుపులోంచి తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ మాత్రలను నమిలి మింగించే ప్రయత్నం చేసి జాతీయ నులిపురుగులనిర్మూలనకు పాటు పడాలని ఆయన కోరారు.

## 16 నుండి జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు

**- నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ మనుచౌదరి**



జాతీయ సమైక్యత వజ్రోత్సవ ర్యాలీ ఏర్పాట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

**నాగర్‌కర్నూల్ రూరల్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** సెప్టెంబర్ 16న నాగర్ కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో 15 వేల మందితో భారీ ర్యాలీ, సమావేశం, వారందరికి భోజన వసతి చేసేందుకు ఏర్పాట్లకు స్థలం, ఏర్పాట్లను అదనపు కలెక్టర్ మనుచౌదరి బుధవారం పరిశీలించారు. నాగర్‌కర్నూల్ లిటిల్ ఫ్లవర్ పాఠశాల నుండి 15 వేల మందితో ప్రారంభం కానున్న భారీ ర్యాలీ 15 వేల మందికి బోజనానికి ప్రభుత్వ క్రీడా మైదానంలో సాయి గార్డెన్‌లో 100 కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి కౌంటర్లకు ఒకటి నుండి 100 వరకు నంబర్లు కేటాయించాలని సూచించారు. 15 వేల మందితో క్రీడా మైదానంలో నిర్వహించే సభ స్థలాన్ని ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులు, మహిళా సంఘాలు, ఉద్యోగస్తులు, ప్రజలకుఎలాంటి ఇబ్బందులు లేకుండాఏర్పాట్లు ఉండాలనిఆదేశించారు. కౌంటర్ల వద్ద రద్దీ లేకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను నిర్వహించారు. ఆయన వెంట జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఆర్డీఓనాగలక్ష్మి, నాగర్‌కర్నూల్ ఇంఛార్జి మున్సిపల్ కమిషనర్ యాదయ్య, ఎంపిడిఓ కోటేశ్వర్, తహసిల్దార్ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

## ఎన్‌ఆర్‌ఈజీఎస్ నీటి వార్డులను గురువారం నాటికి పూర్తి చేయాలి

**◆వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్**



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** మహాత్మ గాంధీ ఎన్‌ఆర్‌ఈజీఎస్ తెలంగాణ మహాత్మ గాంధీ ఎన్‌ఆర్‌ఈజీఎస్ తెలంగాణ రాష్ట్రం 4వ జాతీయ నీటి అవార్డులను 2022 కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు రేపటి వరకు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశన సంగ్వాన్ ఆదేశించారు. జాల్ మంత్రిత్వశాఖ జారీ చేసిన జాతీయ నీటి అవార్డులను-2022 కోసం దరఖాస్తులను అప్‌లోడ్ చేయడానికి అవసరమైన చర్యల కోసం జెఎస్, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎ, ఎమ్‌ఓఆర్‌డీ, జీఓఐ ద్వారా లేఖ యొక్క ప్రతిని రాష్ట్రాలకు తెలియజేయడంతో పాటు పైన ఉదహరించిన విషయం మరియు సూచనలపై దృష్టి సారించడబుతుందని అన్నారు. శక్తి భారత ప్రభుత్వం, ఉత్తమ రాష్ట్రం, ఉత్తమ జిల్లా, ఉత్తమ పంచాయితీ మొదలైన విభాగాలలో ఈ అవార్డులకు తగిన వ్యక్తులు మరియు సంస్థలను గుర్తించి రేపటి వరకు ఆన్‌లైన్ అప్టేడ్ చెయాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ, జడ్పీ సీఈఓ, డిప్యూటీ సీఈఓ, డీపీఓ, సీపీఓ, ఏపీడీ లు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత వజ్రోత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్

**నారాయణపేట, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ హరిచందన జిబి శెట్టి ఫంక్షన్ హాల్‌ను ఎస్పీ వెంకటేశ్వర్లుతో కలిసి తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల సందర్బంగా 16వ తేదీ ర్యాలీ అనంతరం హాల్‌లో నిర్వహించబోయే సమావేశ ఏర్పాట్లను పరిశీలించారు. ర్యాలీలో పాల్గొన్న వారందరికి భోజన సదుపాయాలకు ఎలాంటి అవాంతరాలు జరగకుండా చూసుకోవాలన్నారు. భోజన సమయంలో ఎక్కవ సందడి లేకుండా అధికంగా టేబుల్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాగడానికి నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కె. చంద్రారెడ్డి, పద్మజారాణి, డీఎస్పీ సత్యనారాయణ, ఆర్డీఓ రాంచందర్‌నాయక్, తహసిల్దార్ దానయ్య పాల్గొన్నారు.



# ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలు

**● రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్**



ప్రాక్టీస్ నెట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి



క్రికెట్ ఆడుతున్న మంత్రి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్‌లో రూ. 10 లక్షలతో చేపట్టిన క్రికెట్ ప్రాక్టిస్‌నెట్, డ్రెస్సింగ్ రూం పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలు తయారు చేయడం కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువస్తే రాష్ట్రం మొత్తం 7500 క్రీడా ప్రాంగణాలు తయారయ్యాయని తెలిపారు. వాలీబాల్, షటిల్, కబడ్డి, ఖోఖో, లాంగ్‌జంప్ గ్రౌండ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్రికెట్ ప్రోత్సాహానికి 90 కిట్లు ఇవ్వడం జరిగిందన్నారు. కామన్వెల్త్ క్రీడల్లో దేశంలోనే తెలంగాణ రెండవ స్థానంలో ఉందని దేశానికి క్రీడాకారులు చాలా అవసరమని గుర్తు చేశారు. ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రెండో క్రికెట్ స్టేడియంగా మహబూబ్‌నగర్‌కు పేరు రావడం గొప్ప విషయమన్నారు. మహబూబ్‌నగర్ అభివృద్ధిలో నా సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కోరమోని నర్సింలు, లైబ్రరీ ఛైర్మన్‌రాజేశ్వర్‌గౌడ్, నాయకులు దేవరి మల్లప్ప, సురేష్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్, డిఎస్‌ఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందుతున్న పథకాలు

**● కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కాంక్షిస్తూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజల చేత మన్ననలను పొందుతున్నాయని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. తెలంగాణ పథకాలు దేశం గర్వించేలా ఉన్నాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ సుస్థిరమైన సమర్థపాలనను అన్ని వర్గాల ప్రజలు కీర్తిస్తున్నారని ఆయన కొనియాడారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన సీహెచ్.వేణు రూ.1,25లక్షలు, షబాన బేగం రూ.24వేలు, తర్నికల్ గ్రామానికి చెందిన శివశంకర్ రూ.18వేలు, ఆమనగల్లు మున్సిపాలిటికి చెందిన చంద్రాయన్‌పల్లి తాండకు చెందిన జీల రూ.22 వేలు, ఆమనగల్లు పట్టణానికి చెందిన సీహెచ్.పద్మకు రూ.18 వేలు, విఠాయిపల్లి గ్రామానికి చెందిన బుజ్జికి మంజూరైన రూ.21 వేలు, కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామానికి చెందిన జంగయ్యకు మంజూరైన రూ.15వేలు, కడ్తాల్‌కు చెందిన యాదమ్మకు రూ.21వేలు, చరికొండ గ్రామ అనసూయకు మంజూరైన రూ.14వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుందన్నారు. పథకం అమలులో ప్రభుత్వ తీరును ఆయన కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో నిరాధరణకు గురైన సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రత్యేక రాష్ట్రంలో సమర్ధవంతంగా నిర్వహిస్తూ ఎంతో మంది అభాగ్యులకు అండగా నిలిచిందన్నారు. కష్టాలలో ఉన్న పేదలకు ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేయాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నాయకులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు తదితరులు ఉన్నారు.

## జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను జయప్రదం చేయాలి

**- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి**



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర రూరల్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ఈనెల 16,17,18 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించే తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. దేవరకద్రలో బుధవారం సాయంత్రం నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులతో జాతీయ సమైక్యత వజ్రోత్సవాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ వివిధశాఖల సమన్వయంతో అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్య లు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకుంటూ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను పకడ్బందీగా నిర్వహించి వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం స్తానిక మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో వజ్రోత్సవాల కోసం జరిగే ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. అలాగే ఆ రోజు భోజన ఏర్పాట్ల కోసం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించి పనులను పరిశీలించారు. ఆరోజు ర్యాలీ, సమావేశం ముగిశాక ప్రతి ఒక్కరికి భోజన ఏర్పాట్లను చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సీతారాం, డీఎస్పీ మహేష్, సిఐ రజితారెడ్డి, ఎంపిపి రమా శ్రీకాంత్ యాదవ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జెట్టి నర్సింహారెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, ముడా జిల్లా కార్యవర్గ సభ్యుడు కరణం రాజు, నాయకులు భాస్కర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, బాలరాజు, ఆయా మండలాల ప్రజాప్రతినిదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో బియ్యం నాణ్యతలపై డిఎస్ఓ ఆకస్మిక తనిఖీ



స్టోర్ రూంలో వంట సరుకులను పరిశీలిస్తున్న డిఎస్ఓ

**నాగర్‌కర్నూల్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** మండలంలో గల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల నాగనూల్ కస్తూర్బా గాంధి గురుకుల పాఠశా లలను జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్‌బాబు బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ముందుగా మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించి, విద్యార్థినిల కోసం సిద్ధం చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. స్టోర్ రూంలో నిల్వ ఉన్న బియ్యం, పప్పుదినుసులు, వంటనూనె తదితర సరుకుల నాణ్యతను పరిశీలించారు. పౌర సరఫరాల నుంచి పంపిణీ చేస్తున్న సన్నబియ్యం నాణ్యత ప్రమాణాలను ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లతో అడిగి తెలుసుకున్నారు. బియ్యం వండిన తర్వాత అన్నం ఎలా ఉందో వంట గదిలో పరిశీలించారు. బియ్యాన్ని ఎన్నిసార్లు కడుగుతున్నారు తదితర వివరాలనుఅడిగి తెలుసుకున్నారు. అన్ని విభాగాలను నిశితంగా పరిశీలించారు. కిచెన్, డార్మెటరీ, స్టోర్ రూం, టాయిలెట్స్ వద్ద గల వసతులను స్వయంగా పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటి తహసిల్దార్, టిఎ తదితరులు ఉన్నారు.

## చెరువులో చేపపిల్లలను వదిలిన ఎమ్మెల్యే



**మహ్మదాబాద్, సెప్టెంబరు14 ప్రభాతవార్త:** మహ్మదాబాద్ జూలపల్లి, వెంకట్‌రెడ్డిపల్లి, కొమిరెడ్డిపల్లి, వెన్నచెడ్ గ్రామ పరిధిలోని చెరువులలో పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఉచిత చేప పిల్లలను చెరువులో వదిలారు. జూలపల్లి కమ్యూనిటీ హాల్‌కు 10 లక్షలు, వెన్నచెడ్ సంఘానికి 10 లక్షలు, కొమిరెడ్డిపల్లి సంఘానికి 5 లక్షల రూపాయల సిడిపి నిధుల ద్వారా భవనాలను నిర్మించుకోవడానికి నిధులు ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్యక్షులు మనమోని సత్యనారాయణ, జడ్పీటిసి ఎం. శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి మాధవి, ఎడి రాధారోహిణి, పిఎసిఎస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ లక్ష్మినారాయణ, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోపాల్‌రెడ్డి, ఎఫ్‌సిఎస్ ఛైర్మన్ ఎంపిటిసి పంతులు, చెన్నయ్య, సర్పంచ్‌లు పార్వతమ్మ, కిరణ్‌కుమార్‌రెడ్డి, యాదయ్య, ప్రభాకర్‌రెడ్డి, పుల్లారెడ్డి, ఎంపిటిసిలు శ్రీలక్ష్మి, రాధ, రేణుక, ఎఫ్‌సిఎస్ అధ్యక్షులు అంజలయ్య, కేశవులు, గోపాల్, చెన్నయ్య, నాయకులు జూలపల్లి కృష్ణ , చం ద్రయ్య, నరసింహులు, గోపాల్ పాల్గొన్నారు.

## అర్హులైన బీడీ కార్మికులందరికి జీవన భృతి కింద పెన్షన్ మంజూరు చేయాలి

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** ఎలాంటి ఆంక్షలు లేకుండా బీడీ కార్మికులందరికి జీవనభృతి పెన్షన్ అమలు చేయాలని మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండల కేంద్రంలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జెఎన్ దేవదానం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బీడీ కార్మికులు 20 వేల మంది బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని, ఇందులో అత్యధికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళలు ఉన్నారన్నారు. వీరికి చాలీ చాలని వేతనాలు వస్తున్నాయని, ఎన్టీఆర్ రాష్ట్రంలో ఉన్న బీడీ కార్మికులకులందరికి మొదటి దఫాలో బీడీల జీవన భృతి కొందరికి మాత్రమే మంజూరు చేశారు. నేడు 2002 వరకు కార్మికులు పిఎఫ్ పొందినటువంటి వారు కూడా ఉన్నారు. వీరికి ఎలాంటి అంచనాలు లేకుండా వయసుతో సంబంధం లేకుండా 2021 పిఎఫ్ కటాఫ్ డేట్ తొలగించి ప్రతి బీడీ కార్మికులకు జీవన భృతి కింద పెన్షన్ 2016 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎ. కొండన్న, ఉపాధ్యక్షులు కోళ్ల వెంకటన్న, సహాయ కార్యదర్శి కె. చంద్రన్నలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## వైద్యాధికారిని సన్మానించిన రాష్ట్ర గవర్నర్



**వీపనగండ్ల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన సామాజిక ఆరోగ్య కేంద్రం డా.వంశీకృష్ణ కు రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై మంగళవారం హైదరాబాద్‌లో సన్మానించారు. అయితే వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న డా.వంశీకృష్ణ తో టీబీ పేషెంట్లను ఉమ్మడి మండలంలో ఉన్న వారిని గుర్తించి వారికి నిశ్చయ మిత్ర అనే పథకం ద్వారా దాతలను కూడగట్టి వారికి ఇండియన్ రెడ్‌క్రాస్ అధ్యక్షురాలు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సన్మా నించినట్లు ఆయన తెలిపారు. ఆయన తో పాటు వనపర్తి జిల్లాలో మిగతా ఐదు మందికి కూడా సన్మానం జరిగినట్లు ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మండలంలో టీబీ పేషెంట్లు లేకుండా చూడడమే తమ బాద్యత అని ఉన్న వారిని గుర్తించి వారికి తగు విధాలుగా మందులు అందించి నయం చేయడం జరుగుతుందని దానితో పాటు వారికి వివిధ రకాలైనటువంటి న్యూట్రిషన్ అందించడం కోసం దాతలను గుర్తిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## జాతీయ నులిపురుగుల నివారణ ర్యాలీ



**తెల్కపల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కార్వంగ గ్రామంలో బుధవారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా పాలెం వ్యవసాయ కృషి విజ్ఞాన కేంద్రం రావేష్ విద్యార్థుల ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి ప్రజల చైతన్యం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మిదేవి స్వామి,ఉపసర్పంచ్ అమరేందర్‌రెడ్డి, ఎంపిటిసి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్,ఉపాధ్యాయులుకృష్ణయ్య,వ్యవసాయరావేష్ విద్యార్థులుకీర్తి,మాధవి, భవాని, ఆకాంక్ష, జ్యోతి,అపురూప,ఆశా కార్యకర్తలుశ్రీలత, అనురాధ,పార్వతమ్మ,జయమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకుడి మరణం పార్టీకి తీవ్ర నష్టం

### -అంత్యక్రియల్లో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి, నాయకులు



**ఇటిక్యాల సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** ఇటిక్యాల మండలం దర్మవరం గ్రామానికి చెందిన టి కృష్ణ ఆకాల మరణం చెందడం వల్ల సిపిఐ పార్టీకి తీవ్ర నష్టమని పార్టీ పరంగా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మంగళవారం రాత్రి 11 గంటల సమయ ప్రాంతంలో జమ్మిచెడు గ్రామంలో తెలిసిన వారు ఉంటే వెళ్లిగా ఆ సమయంలో అనుమానస్పదంగా గుండె పోటుతో చనిపోయినట్లు తెలిస్తుంది. మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టు మార్టం నిర్వహించారు.బుధవారం సాయంత్రం సొంతగ్రామం దర్మవరంలో సర్పంచు మధునాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, సిపిఐ జిల్లా నాయకులు, ఆయన బౌతిక గాయంపై సిపిఐ పార్టీ జెండాను కప్పి నివాళ్లుర్పించి గ్రామస్తులు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ కొరకు ఎంతో కృషి చేశారని వారి కుటుం బానికి నాయకులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో సిపిఐ జిల్లా నాయకుల పెద్దబాబు, రంగన్న, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి నర్సింహులు, ఏఐవైఎఫ్ పరమేష్, చెన్నయ్య,బుచ్చన్న, ఆశన్న, యూత్‌ఫర్ పబ్లిక్ జిల్లా నాయకులు ఆర్‌వి శేషు తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ కేంద్రం ప్రారంభం



కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌వీకే కార్యదర్శి ఎస్.వినయ్ కుమార్

**వీపనగండ్ల,సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వీపనగండ్ల, బొల్లారం గ్రామలో కావలి లక్ష్మి స్మారక కుట్టు మిషన్ కేంద్రాన్ని ఎస్‌వికే కార్యదర్శి ఎస్.వినయ్‌కుమార్ ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రాన్ని గ్రామ మహిళలు, యువతులు, పక్క గ్రామాల వారు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలబడాలని వారు కోరారు. యువతులకు ఈ కుట్టుమిషన్ ఒక సువర్ణ అవకాశంగా భావించి తమ స్వశక్తితో ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా కృషి చేసేందుకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో ఇక్కడ కుట్టు మిషన్ కేంద్రం కావలి లక్ష్మిస్మారకార్థం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జబ్బార్, మండల కార్యదర్శి బాలరెడ్డి, జిల్లా నాయకులు మండ్ల కృష్ణయ్య, నాయకులు బాలగౌడ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ నులి పురుగుల నిర్మూలన దినం

**వీపనగండ్ల,సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** నేడు జాతీయ నులి పురుగుల దినం నేటి నుండి జాతీయ నులి పురుగుల దినోత్సవం అని జరుపుకోవడం జరుగుతుందని వీపనగండ్ల పీహెచ్‌సీ వైద్యాధికారి వంశీకృష్ణ తెలిపారు. ఆయన ఈ సందర్భంగా బుధవారం మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం అన్ని అంగన్వాడీ సెంటర్‌లలో, అన్ని పాఠశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని కాబట్టి అందరు ప్రజాప్రతినిధులు సహకరించి మీ అమృతాస్థాల చేతుల మీదుగా చిన్నారులకు ఈ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగలరని మనవి. పత్రిక విలేకరులందరు ఈ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని గురించి ప్రజల్లో అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందరు కృషి చేయాలని ఆయన కోరారు.

## విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలి



**వెల్దండ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడే జన్మ సాకర్థమవుతోందని గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. వెల్దండ మండల పరిధిలోని కొట్ర ప్రాథమిక పాఠశాలలో బుధవారం హెచ్‌ఎం రామారావు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ జంగయ్యతో పాటు పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ చదువు ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని, ఆ దిశగా విద్యార్థులు చిన్నప్పటి నుంచే కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని, ఎన్ని కష్టాలు ఎదురైన విద్యలో వెనకడుగు వేయవద్దని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

## ఎంబీ చర్చి ప్రహరి గోడ నిర్మాణానికి భూమి పూజ



**గోపాల్‌పేట,సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని దేవిడ్ మెమోరియల్ ఎంబి చర్చి ప్రహరీ గోడ నిర్మాణానికి సర్పంచ్ శ్రీనివాసులు, వైఎస్ ఎంపీపీ చంద్రశేఖర్ లు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ప్రహరీగోడ నిర్మాణానికి దాదాపు రూ.10లక్షల నిధులు పనులు చేపట్టనున్నట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో చర్చిఫాస్టర్ బెంజిమెన్, టీఆర్‌ఎస్ నాయకులు కర్రోళ్ల భాస్కర్, కోదండం, చంద్రశేఖర్, బాలస్వామి, తదితరులు ఉన్నారు.

# మహిళా భద్రతపై షీటీం కౌన్సిలింగ్

### - అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్

**నాగర్‌కర్నూల్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గత నెలలో షీటీంకు వచ్చిన ఫిర్యాదులపై నేరారోపణ చేయబడ్డ వ్యక్తులకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మహిళా భద్రత విభాగం అడిషనల్ డిజి స్వాతి లక్రా, డిఐజి సుమతి, జాగృతి ఫౌండేషన్ కౌన్సిలర్ గీతచెల్లా, షీటమ్స్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ కౌన్సిలింగ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని నేరారోపణ చేయబడ్డ 11 మందికి నాగర్‌కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ ఆధ్వర్యంలో వారి ప్రవర్తనలో మార్పు తీసుకువచ్చేలాగా కౌన్సిలింగ్ చేయడం జరిగింది. చెడు సావాసాలకు దూరంగా ఉండే విధంగా, తల్లిదండ్రుల గొప్పదనాన్ని తెలియజేస్తూ పిల్లల గురించి తల్లిదండ్రు లు పడే కష్టాలు వివరిస్తూ మొబైల్ ఫోన్ వల్ల జరిగే నష్టాలను తెలియపరుస్తూ చిన్నచిన్న విషయాలకు ఆకర్షితులై తమ నిండు జీవితాన్ని బంగారు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టు కోవద్దని సూచించారు. ఒక చిన్న సంఘటన ఈ చిన్నారుల,యువతులమహిళల జీవితాల్లో పెను విషాయాన్ని నింపుతుందని ప్రశాంతంగా గడిపే వారి జీవితాలు నాశనం అవుతాయని, నిత్యం ఎక్కడో ఒకచోట ఆకతాయిల చేష్టల వల్ల ఆడ పిల్లలు వేదింపులకు గురవుతూనే ఉన్నారు. వీటన్నింటికి చెక్‌పెట్టే విధానంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం షీటీమ్స్ ద్వారా పాఠశాలల్లో, కళాశాలల్లో సైబర్ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సైబర్ అంబాసిడర్లుగా సిద్దం చేస్తుందన్నారు. 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ కౌన్సిలర్ అరుణ, టీం సభ్యురాలు శ్రీజలు మైనర్ బాలురకు, తల్లిద ండ్రులు కౌన్సిలింగ్ నిర్వహించారు.





మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్, పాల్గొన్న పోలీస్ సిబ్బంది, మైనర్లు

# ఘనంగా జాతీయ హిందీ దివస్

### - హిందీ పండితులకు ఘన సన్మానం

**తెల్కపల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పరిసర గ్రామాలలో బుధవారం జాతీయ భాష హిందీ దివస్ ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో, కెకెరెడ్డి పాఠశాలలో సిద్ధార్థ మోడల్ స్కూల్ మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో హిందీ దివస్‌ను జరుపుకున్నారు. ఈసందర్భంగా హిందీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ హిందీభాష ప్రాముఖ్యతను, త్రిభాషా సూత్రాన్ని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్‌గౌడ్, ప్రిన్సిపల్ ప్రభాకర్‌లు మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో ప్రజలను ఏకం చేయుటలో హిందీ భాష ఎంతగానో తోడ్పడిందన్నారు. ఈ సందర్భంగా హిందీ పండితులు సాధికబేగం, ఎండి పాషలను విద్యార్థులు ఘనంగా సత్కరించి వారికి మెమెంటోలు అందజేశారు. అనంతరం హిందీ భాషపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యశ్రీ,సతీష్‌కుమార్‌గౌడ్, మల్లేష్, ఆంజనేయులు, రమేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఉప్పునుంతల, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** సెప్టెంబర్ 14 జాతీయ హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు హిందీ ఉపన్యాసం, పాటలు, నృత్య పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని, తమ ప్రసంగాలలో,పాటలలో అద్భుతంగా హిందీ గొప్పదనాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు కమలేకర్ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ జాతి సమైక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే భాష హిందీని అందరు నేర్చుకోవాలని కోరారు. హిందీ ఉపాధ్యాయులు కమలేకర్ నాగేశ్వర్‌రావును సన్మానించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మారావు, ఉపాధ్యాయులు శ్రీనివాసమూర్తి, అనురాధ, అనసూయ, సత్యనారాయణ, సతీష్, చంద్రశేఖర్, కల్పన,శ్యాంసుందర్, అజ్మతుల్లా, నాగేశ్వర్‌రావు, అజీమ్, పర్వతాలు పాల్గొన్నారు.



హిందీ పండితులను సన్మానిస్తున్న విద్యార్థులు

**మక్తల్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో హిందీ భాషా దినోత్సవం సందర్భంగా మొదటి వైస్ ప్రెసిడెంట్ అంబదాసు అధ్యక్షతన లయన్స్ భవన్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జాతీయ భాష అయిన హిందీ భాషా ప్రాముఖ్యత అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించడంతో పాటు విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం హిందీ ఉపాధ్యాయులు విభీషణ్, సుధీర్, విజయలక్ష్మి, శాంతాబాయి, లక్ష్మి,రహమత్,నరసింహ, ఆనంద్,వెంకటేష్, బాలకృష్ణ, రూప, అమృత,శ్రీకాంత్‌లను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్‌సెక్రెటరి డివిచారి, అడ్మినిస్ట్రేటర్ అక్కల సత్యనారాయణ, కట్టా వెంకటేష్, అంజన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





హిందీ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

## పేదల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యం

### ● దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



కొత్త ఆసరా పింఛన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**మూసాపేట, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** మండలంలోని చక్రాపూర్ పోల్కంపల్లి కొమిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన ఆసరా పింఛన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పర్యటించి ఆయా గ్రామాలకు చెందిన లబ్దిదారులకు అందజేశారు. పోల్కంపల్లి 108 మంది కొత్త ఆసరా పింఛన్ కార్డులను, 240 పాత పింఛన్ కార్డులు మొత్తం 348 మంది లబ్దిదారులు చక్రాపూర్ కొత్త పెన్షన్ కార్డులు 46 పాతవి, 189 మొత్తం చక్రాపూర్ గ్రామానికి చెందిన కొందరికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రెండు లక్షల 11 వేల రూపాయలను లబ్దిదారు లకు అందజేశారు. నరసమ్మ అనే మహిళ చనిపోతే రైతుభీమా 5 లక్షల చెక్కును ఆమె భర్త డబ్బా సాయన్నకు భీమా చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, కొమిరెడ్డిపల్లి గ్రామంలో ఆసరా పింఛన్ కార్డులు కొత్తగా 51 లబ్దిదారులకు ఆసరా పెన్షన్ కార్డులు అందజేసి ఎమ్మెల్యే అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కెసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి చెందుతూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. వితంతు, ఒంటరి మహిళ, బీడీ, గీత, చేనేత కార్మికులు, బోధ వ్యాధిగ్రస్తులు, డయాలసిస్,ఎయిడ్స్ బాధితులకు కూడా పింఛన్ అందిస్తూ సీఎం కెసిఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోతాడన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పాలిస్తున్న రాష్ట్రాల్లో ఇలాంటి ఒక్క పథకమైనా అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**వెల్దండ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని పోచమ్మగడ్డ తాండలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో రూ.5లక్షల నిధులతో సర్పంచ్ వరలక్ష్మిపంతులనాయక్, ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్, కొండల్, చంద్రశేఖర్‌లు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యత ఫౌండే షన్ చైర్మన్ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అందజేసిన రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. గత పది రోజుల క్రితం ఎన్ఆర్ఐ రాఘవేందర్‌రెడ్డి తాండలో పర్యటించి తెలుసుకున్న సమస్యల్లో భాగంగా తాండ వాసుల కోరిక మేరకు సీసీ రోడ్డు పనులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధే తమ ధ్యేయమని రాఘవేందర్‌రెడ్డి ముందుకు రావడం హర్షదాయకమన్నారు. తాండ అభివృద్ధికై తన స్వతహాగా డబ్బులు కేటాయించి అభివృద్ధి పరుస్తున్న ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి తాండ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, జయరాం,విమల్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## కళాశాలలో బాధ్యతలు స్వీకరించిన జూనియర్ అసిస్టెంట్లు



నూతన జూనియర్ అసిస్టెంట్ లను సన్మానిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

**పాన్‌గల్,సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌లు కిరణ్ కుమార్ రెడ్డి, శివయ్య, అంజయ్యలు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వీఆర్‌ఓలు పనిచేస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌ఓ లను ఇతర శాఖలకు మార్చడంతో పాన్‌గల్ జూనియర్ కళాశాలకు ముగ్గురు జూనియర్ అసిస్టెంట్ లను కేటాయించింది, ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ముగ్గురు జూనియర్ అసిస్టెంట్ లను ప్రిన్సిపల్ ప్రకాశం శెట్టి ఆధ్వర్యంలో అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రకాశం శెట్టి మాట్లాడుతూ కళాశాలల్లో అధ్యాపకుల పాత్ర ఎంతగా ఉంటుందో అధ్యాపకేతర ఉద్యోగుల పాత్ర కూడా అంతగానే ఉంటుందన్నారు. కళాశాలలో చదువుకున్న విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రారంభానికి సిద్ధమవుతున్న కేజీబీవీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

### ఎమ్మెల్యే ఆలన్న పట్టుదలతో కల సాకారం: జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్



కస్తూర్భా పాఠశాలను పరిశీలిస్తున్న జడ్పీటీసీ, ఇతర ప్రజాప్రతినిధులు

**మదనపురం,సెప్టెంబర్14 ప్రభాతవార్త:** మదనపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తిర్మలాయపల్లె డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఈనెల 19వ తేదీన ప్రారంభానికి సిద్ధమవుతున్నట్లు జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ తెలిపారు. బుధవారం పాఠశాలను పరిశీలించి మాటాకలడారు, స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పట్టుదలతో 3 కోట్లకు పైగా నిధులను వెచ్చించి భవన నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు సూచించారు. ప్రారంభ సమయానికి ఎలాంటి అవకతవకలు లేకుండా అన్ని వసతుల ఏర్పాట్లు సక్రమంగా జరగాలని అధికారులకు వెల్లడించారు. ప్రారంభోత్సవాలకు రాష్ట్ర మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే తో పాటు జిల్లా ఉన్నతాధికారులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్ నారాయణ, ఇంజనీరింగ్ అధికారులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రేణుక, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిట్లి యాదగిరి, నాయకులు చాంధ్ పాషా, రవీందర్ రెడ్డి, వెంకట్, నారాయణ, వడ్డేరాములు, సత్యం యాదవ్, మనోజ్ కుమార్, కృష్ణ, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**కల్వకుర్తి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం75 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బుధవారం బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించామని, ఈ నెల17వ తేదీ వరకు వినూత్న కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శేఖర్‌రెడ్డి, కృష్ణగౌడ్, బోడ నరసింహ, నరేష్‌చారి, సురేందర్‌గౌడ్, అనిల్, పరుశరాములు, శ్రీశైలం, ప్రశాంత్, శివ, చింటూ తదితరులు ఉన్నారు.



## ఘనంగా గౌస్‌బాబా ఉర్సు వేడుకలు



దేవరకద్రలో గంధాన్ని తీసుకవస్తున్న మక్దూమ్‌బాబా

**దేవరకద్ర రూరల్,సెప్టెంబరు14 ప్రభాతవార్త:** దేవరకద్రలో మంగళవారం రాత్రి స్థానిక రైల్వేస్టేషన్‌లో కొలువుదీరిన హజ్రత్ మొహ్మద్ గౌస్‌బాబా ఉర్సు వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.మొహ్మద్ గౌస్‌బాబా కుమారుడు మొహ్మద్ మక్దూమ్‌బాబా అధ్వర్యంలో ఉర్సు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గంధోత్సవాన్ని పట్టణ పురవీధుల గుండా భారీ ఎత్తున ఊరేగించారు.అలాగే బుధవారం దర్గాలో ఖత్మేఖు రాన్, ఫాతెహాలతో పాటుపలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌస్ బాబా దర్గాను రంగురంగుల విద్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరిం చారు. వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలంకించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## దళితుల అభ్యున్నతికి టిఆర్ఎస్ కృషి



మాట్లాడుతున్న తెరాస నాయకులు

**అచ్చంపేట అర్బన్, సెప్టెంబరు14 ప్రభాతవార్త:** ఢిల్లీలో నూతన పార్లమెంట్ భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని తెలంగాణ శాసనసభలో ఏకగ్రీవ తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించినట్లు ముఖ్యమంత్రి కెసిఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు అచ్చంపేట దళితుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెరాస నేతలు తెలిపారు. దేశంలో, ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో దళితులకు అనేక సంక్షేమ పథకాలు పెట్టి దళితుల ఆర్థిక పరిపుష్టి ధ్యేయంగా పని చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిదంగా నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని తీర్మాణం చేసేటప్పుడు దుబ్బాక బిజెపి ఎమ్మెల్యే అయిన రఘునందన్‌రావు శాసన సభ నుండి వెళ్లిపోవడాన్ని మేం తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి పార్టీ అంటేనే దళిత వ్యతిరేక పార్టీ అనేది మరోసారి రుజువైందని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ శంకర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులుబిసమోలా ఆనంద్,కర్ణబాబు, గుండె మహేష్, కొంకి విజయ్, బద్దుల పర్వతాలు, బద్దుల శంకర్, మల్లేష్, శంకర్ పాల్గొన్నారు.

## సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి

### -మండల వ్యవసాయ అధికారి నాగార్జునరెడ్డి

**లింగాల, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** పంటకు సస్యరక్షణ చర్యలతోనే అధిక దిగుబడి సాధ్యమవుతుందని మండల వ్యవసాయ అధికారి నాగార్జునరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కోమటికుంట గ్రామ శివారులో గల పత్తి పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణకు రైతులకు తగు సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా అకాల వర్షాలతో పంటలలో తెగుళ్లు ఆశించి నష్టపరుస్తున్నందున సస్యరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. పత్తి పంటలకు అధిక వర్షపాతం మూలంగా చిగుర్లు ముడుచుకుపోయే తెగుళ్లు వస్తున్నాయన్నారు. పచ్చ పురుగు ఆశించడంతో గూడ ఎండిపోతున్నదని రైతులు ముందుగా పురుగు నివారణకు తాము సూచించిన మందులను పిచికారి చేయాలని అన్నారు. ఆ తర్వాత మూడు రోజులకు చేను బలంగా ఉండేందుకు రసాయనిక మందులను వాడాలని సూచించారు. పంటలకు సోకే తెగుల నివారణకు ఏఈఓలు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి ఇస్తున్న సూచనలను రైతులు పాటించాలని కోరారు.



## సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం



**వెల్దండ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిటవరమని టీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కేశమల్ల కృష్ణ అన్నారు. వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందినగంగపురం సంతోషకుఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన రూ.44 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం కేశమల్ల కృష్ణ అందించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, శ్రీను, ప్రవీణ్, కొండల్, ప్రశాంత్, సుధాకర్, గణేష్, ఆంజనేయులు, అల్లాజీ తదితరులు ఉన్నారు.

## జాతీయ భాష హిందీ ఉండడం సర్వత్రా ఆమోదం



సమావేశంలో మాట్లాడుతున్న ఠాగూర్ స్కూల్ కరస్పాండెంట్ గొడుగు వెంకటయ్య

**భూత్పూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** మన దేశానికి హిందీ జాతీయ భాష ఉండడం యావత్ భారతా వనికి ఆమోదయోగ్యమని భూత్పూర్ ఠాగూర్ మెమో రియల్ స్కూల్ కరస్పాండెంట్ గొడుగు వెంకటయ్య, ప్రిన్సిపాల్ కాడ్లూర్ చాముండేశ్వరి స్పష్టం చేశారు. బుధవారం జాతీయ హిందీ భాషాదినోత్సవం (హిందీదివస్)ను పురస్కరించుకుని పాఠశాలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు హిందీ పండిట్ శబానాబేగం, మతీన్‌బేగంలను వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ హిందీ భాష నేర్చుకోడానికి చాలా సరళంగా ఉంటుందని, అధికశాతం వ్యాకరణముండదని చెప్పారు. హిందీ ప్రాచీన కావ్యధారలో కబీర్‌దాస్, తులసీదాస్, సూర్‌దాస్, రహీంఖాన్‌ఖానా, మీరాభాయ్, బీహారీలాల్ ప్రముఖంగా చెప్పకోదగ్గ కవులని పేర్కొన్నారు. ఆధునిక హిందీ కవులలో సుమిత్రానందన్ పంత్, మైథిలీశరణ్‌గుప్త్, సూర్యకాంత్ త్రిపాఠినిరాలా, జయశంకర్ ప్రసాద్, రాంధారీసింగ్‌దినకర్, ప్రేమ్‌చంద్, హరివంశ్‌రాయ్ బచ్చన్ వంటి కవులు ఆదర్శ ప్రాయులన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయ్ ఐక్యరాజ్యసమితీలో హిందీలోనే తన ప్రసంగం గావించారని తెలిపారు. హిందీ మన హిందూదేశమైన భారత్‌లో 70 శాతం ప్రజలు హిందీని అర్థం చేసుకుని మాట్లాడుతున్నారని చెప్పారు.

## మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం

**వెల్దండ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన అకినమోని పార్వతమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అలీ, అంజి, నిజాం, మల్లేష్, రవితో పాటు తదితరులు ఉన్నారు.

## వృద్ధుడికి అండగా నిలిచిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్



ఆర్థిక సహాయం అందజేస్తున్న గ్రామస్తులు

**కల్వకుర్తి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం గుండూర్ గ్రామానికి చెందిన హామీద్ పేగుకు సంబంధించిన సర్జరీ కావడంతో ఆర్థిక పరిస్థితి బాగ లేకపోవడంతో గుండూర్ మాజీ సర్పంచ్ వెంకటయ్య ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎన్ఆర్ఐ హామీద్ కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని సమకూర్చడంతో ఫౌండేషన్ సభ్యులు హామీద్‌కు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఆవ గణేష్, హసన్, రామకృష్ణ, షపీబాబా, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పేద ప్రజల అభ్యున్నతి కోసం ఐక్యత ఫౌండేషన్ ఎల్లప్పుడు సిద్ధం

**వెల్దండ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** పేద ప్రజల అభ్యున్నతి కోసం ఐక్యత ఫౌండేషన్ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్ అన్నారు. వెల్దండ మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తాండకు చెందిన వికలాంగుడు శంకర్ ఆర్థిక పరిస్థితి బాగ లేకపోవడంతో ఐక్యత పౌండేషన్ దృష్టికి తీసుకెళ్లడంతో బుధవారం సర్పంచ్ వరలక్ష్మిపంతులనాయక్, ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్‌లు రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు జయరాం, మున్న, జగన్, చంద్రశేఖర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ఆత్మగౌరవం కోసం గ్రామ దళితుల తీర్మాణం



ఒప్పంద పత్రం రాసుకున్న దళితులు

**గండీడ్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** గండీడ్ మండల కేంద్రంలోని దళితులు జంగంరెడ్డిపల్లి కొత్త గ్రామ పంచాయతీలో ఒకవ్యక్తి చనిపోగా మేము బొందలు కొట్టమని మాకు ఆత్మగౌరవం ఉందని మా పెద్దలు మేము తరతరాలుగా మీకు సేవ చేస్తున్నామని, మమ్మల్ని చిన్నచూపు చూస్తున్నారని, సమాజంలో అందరు సమానం అంటారు కాని అక్కడికి వస్తే మాతోపాటు చదువుకున్న సోదరులు మమ్మల్ని ఒకరకంగా చూస్తున్నారని ఆ గ్రామ కుల పెద్దలు గ్రామసర్పంచ్, గ్రామస్తులకు ఏ సమస్య లేకుండా సుతిమెత్తగా తప్పుకున్నారు. గండీడ్ మండల గ్రామదళితులు బొందలు కొట్టమని చెప్పారు. వారు కులపెద్దలందరు ఒప్పంద పత్రం రాసుకున్నారు.

## ఎమ్మెల్యేకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వినతి



**జడ్చర్ల, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** మత్స్య పారిశ్రామిక కో ఆపరేటివ్ సొసైటీ కోసంభవనం మంజూరు చేయించాలని నసరుల్లాబాద్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే డా. సి. లక్ష్మారెడ్డిని బుధవారం ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. నసరుల్లాబాద్ సొసైటీ బిల్డింగ్ మంజూరు చేయాలని, జడ్చర్ల డ్రైనేజీ వాటర్ నేరుగా చెరువులోకి వస్తుందని, ఆయన మురుగునీరు చెరువులో చేరనీయకుండా కాల్వ ఏర్పాటు చేయాలని కోరారు. చెరువు కావలికార్లకు నాలుగు బోట్లు ఇప్పించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కమిటి అధ్యక్షులు బాదనమోని వెంకటేష్, కార్యదర్శి పొనమని రాఘవేందర్, ఉపాధ్యక్షులు భూషణమని సాయిలు, డైరెక్టర్లు పొనమని చిన్న బాలస్వామి, కాకి జంగయ్య, బొక్క కేశవులు, అనుప జంగయ్య, బండారి జగదీష్, కావలి శ్యాంసుందర్, బూరుగుపల్లి నాగరాజు, మేస్త్రి బుచ్చయ్య ఉన్నారు.

## విమోచన దినం సందర్భంగా బైక్ ర్యాలీ

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** బిజెవైఎం జిల్లా అధ్యక్షులు కొత్తకోట కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు విమోచన దినాన్ని పురస్కరించుకుని బైక్ ర్యాలీ (తిరంగా యాత్ర) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు వీరబ్రహ్మాచారి, ఫ్లోర్ లీడర్ అంజయ్య జెండా ఊపి ప్రారంభించారు. బైపాస్ దగ్గర నుండి బస్టాండ్ మీదుగా క్లాక్‌టవర్ నుంచి బిజెపి కార్యాలయానికి చేరుకోవడం జరిగింది. ఆ తర్వాత కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి నియోజకవర్గ స్థాయి సమావేశాల్లో తదుపరి కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. కార్యక్రమంలో బిజెవైఎం అధికార ప్రతినిధి శ్రీధర్, కార్యదర్శి సాయి, బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, నాయకులు శివారెడ్డి, హరీష్, శివలింగం, అభిషేక్, వెంకటేష్, రవి, గోపి, సత్యం పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**◆రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్**





వీసీలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్, పాల్గొన్న జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా అధికారులు

**నారాయణపేట, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించుకునేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం ఉదయం హైద్రాబాద్ నుండి విడియో కాన్ఫరెన్స్ ద్వారా జాతీయ సమైక్యత వజ్రోత్సవాల నిర్వహణపై సమీక్ష నిర్వహించి నిర్వహణపై పలు సూచనలు చేశారు. 15వ తేదీ నుండి 18 వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలపై త్రివర్ణ పతాక రంగు విద్యుత్ లైట్లు వేయించే విధంగా చూడాలని సూచించారు. 16వ తేదీన జరిగే ర్యాలీ అన్ని నియోజకవర్గాల్లో పకడ్బందీగా ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. 17వ తేదీన జిల్లా కే ంద్రాల్లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని అదేరోజు ఉదయం జిల్లాలోని గిరిజన ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ఎస్‌హెచ్‌సి మహిళలను బస్సుల ద్వారా ఎలాంటి అసౌకర్యం కలగకుండా హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియం గ్రౌండ్‌కు మధ్యాహ్నం 1 గం.లలోపు చేరుకునే విధంగా చూడాలన్నారు. 18వ తేదీన జిల్లా కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నజిల్లా కలెక్టర్ డి. హరిచందన మాట్లాడుతూ 16వ తేదీన జిల్లాలోని 3 నియోజకవర్గాల నారాయణపేట, మక్తల్ మున్సిపాలిటీల్లో ఒక్కో మున్సిపాలిటీలో 15 వేల మందితో ర్యాలీ నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ ర్యాలీలో నియోజకవర్గ ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా నియోజకవర్గ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు. నారాయణపేట పట్టణంలో చిట్టెం నర్సింరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జమ అయ్యి జిల్లా కేంద్రంలోని జిబి శెట్టి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడే సమావేశం నిర్వహించి వచ్చిన జనాలకు అక్కడ ఫంక్షన్ హాల్‌లో భోజనాలు ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో కళాశాల మైదానం నుండి ద్వారకా ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, భోజనాలు అక్కడే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 17వ తేదీన ముఖ్య అతిథి చేతులమీదుగా జాతీయపతాకావిష్కరణ కార్యక్రమాన్ని స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేరోజు ఉదయం 8 గం.లకు జిల్లాలోని 11 మండలాలు, మున్సిపాలిటీల నుండి బస్సులు ఏర్పాటు చేసి గిరిజన ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, మహిళా సంఘాల ప్రతినిధులను హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందన్నారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి బస్సులో ఎంపిడిఒలను లైజనింగ్ ఆఫీసర్ గాను, ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను నియమించడం జరిగిందన్నారు. మంచి నీరు, అల్పాహారం, మధ్యాహ్న భోజనాలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 18వ తేదీన నారాయణపేట పట్టణంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగానిర్వహించుకునేందుకుచర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే అందరు జిల్లాఅధికారులకు, ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్లకు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ నుండి డిజిపి మహేందర్‌రెడ్డి, వివిధ శాఖల ప్రత్యేక కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రెటరీలు, జిల్లా నుండి ఎస్పీ జె.మనోహర్, అదనపు కలెక్టర్ మను చౌదరి, మోతిలాల్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా నుండి ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, పద్మజారాణి, డీఎస్పీ సత్యనారాయణ, ఆర్డీఓ రాంచందర్ నాయక్, జిల్లా అధికారులు జాన్ సుధాకర్, జ్యోతి, గోవిందరాజన్, వీరస్వామి, కృష్ణమచారి, హరనాథ్‌రెడ్డి, గోపాల్‌నాయక్, మురళి, ఏఓ నరి ్సంగ రావు, తహసిల్దార్‌దానయ్య, మున్సిపల్‌కమిషనర్‌సునిత పాల్గొన్నారు.

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** ఈనెల 16వ తేదీ నుండి 18 వరకు నిర్వహించనున్న తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ సూచించారు. బుధవారం హైదరాబాద్ నుండి సీఎస్ రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి 3రోజుల పాటు నిర్వహించనున్న తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను ఈనెల 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు నిర్వహించాలని ఆయన తెలిపారు. 16వ తేదీన ప్రతి నియోజకవర్గంలో నిర్వహించే ర్యాలీ రూట్ మ్యాప్ తయారు చేయాలని, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు సమన్వయంతో 15వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించాలని ఆయన సూచించారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతున్న నేపథ్యంలో భోజనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, మండలాలవారీగా అధిక సంఖ్యలో భోజన కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. 17వ తేదీన జిల్లా కేంద్రాల్లో ముఖ్య అతిథిచే జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని, హైదరాబాద్‌లో జరిగే ఆదివాసీ భవన్ ప్రారంభానికి జిల్లాకుకేటాయించినలక్ష్యాల మేరకుఎస్టీలను తరలించాలని, బస్సు, భోజన సౌకర్యాలు కల్పించేందుకు అదనపు నిధులు విడుదల చేస్తామని ఆయన తెలిపారు. 18వ తేదీన జిల్లా కేంద్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ప్రముఖ కళాకారులను స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం చేయాలని ఆయన సూచించారు. జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన భవనాలకు ట్రైకలర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ యాస్మిన్ బాషా జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా పరిధిలోని 15వేలమందితో భారీ ర్యాలీ నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వ పాలిటెక్నిక్ నుండి మెడి కల్ కళాశాల వరకు ఉదయం 11గంటలకు భారీ ర్యాలీ నిర్వహించాలని ఆమె తెలిపారు. 8,9,10వ తరగతి విద్యార్థులు 4,500 మంది, ఇంటర్ కళాశాల విద్యార్థులు 6వేల మంది, డిఆర్ డిఓ శాఖ ద్వారా 3వేల మంది, వనపర్తి నియోజకవర్గ పరిధిలో సర్పంచులు, వార్డు సభ్యులు, 128మందిపంచాయితీ సెక్రటరీలు, 128మంది పాల్గొంటారని ఆమెవివరించారు. వజ్రోత్సవ వేడుకలకుఆయా శాఖల అధికారులకు నిధులు కేటాయించినట్లు ఆమె సూచిం చారు. జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖఅధికారికి వైద్యశాఖ బాద్య తలు చేపట్టాలని, మార్కెటింగ్ శాఖఅధికారికి 16వేల జాతీయ పతాకాలను ఏర్పాటు చేయాలని, పోలీసు శాఖ ద్వారా డ్రోన్ కెమరాలు ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమశాఖ అధికారులు సంస్కృ తి కార్యక్రమాల బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సమన్వయంతో ర్యాలీ ని విజయవంతం చేయాలని ఆమె తెలిపారు. ర్యాలీ అనంతరం భోజనం ఏర్పాటుకోసం అవసరమైన కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి కౌంటర్ వద్ద అధికారులకు బాద్యత అప్పగించా మని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా కట్టుదిట్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. 18వ తేదీన సాంస్కృక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన భవ నాలు ట్రైకలర్ లైటింగ్‌తొ సుందరీకరణ చర్యలు చేపట్టాలనా ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ)ఆశీశ్ సంగ్వాన్ (రెవెన్యూ)డి.వేణుగోపాల్, జిల్లా అధజకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రాజీనామా చేస్తే జడ్చర్ల అభివృద్ధి చెందుతుది

**నిరుపేదలకు డబుల్ బెడ్‌రూంలు ఇవ్వడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం: నిరసన దీక్షలో టీపీసీసీ కార్యదర్శి అనిరుధ్‌రెడ్డి**



నిరసన దీక్షలో మాట్లాడుతున్న అనిరుధ్‌రెడ్డి

**రాజాపూర్, సెప్టెంబరు 14 , ప్రభాతవార్త:** స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే జడ్చర్ల నియోజకవర్గం మరింత అభివృద్ధికి నోచుకోనుందని టీపీసీసీ కార్యదర్శి, జడ్చర్ల కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త జనంపల్లి అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. రాజాపూర్ మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన నిరసన దీక్షలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణలోని మునుగోడులో ఎన్నికలు జరుగుతున్నాయని అక్కడి ఎమ్మెల్యే రాజీనామా చేస్తే టీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ మూడువేల కోట్లు పలు అభివృద్ధి కార్యక్రమాలు వెచ్చిస్తున్నారని, ఇక్కడ కూడా స్థానిక ఎమ్మెల్యే తన పదవికి రాజీనామా చేస్తే మూడు వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తాడని అన్నారు. తనకు ఎమ్మెల్యే కావాలని లేదని, వచ్చిన కోట్ల రూపాయలతో నిరుపేదలకు ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూంలు వస్తాయని, దీంతో పాటు జడ్చర్ల నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి చెందుతారన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఇళ్ల స్థలాలు ఉండి కూడా డబుల్ బెడ్‌రూంలకు నోచుకోవడం లేదని, ఇళ్లులేని నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇస్తానన్న హామీలు నెరవేర్చేంత వరకు తానుపలు రకాలుగా ఉద్యమాలు చేస్తూనే ఉంటానన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నిరసనదీక్షలు చేపడుతున్నట్లు చెప్పారు. నిరసన దీక్షలకు మంచి స్పందన లభిస్తుందని, ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు తాను ఎల్లప్పుడు ముందుంటానన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇళ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అనంతరం రంగారెడ్డిగూడ ఎంపీటీసీ భర్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ నాయక్, దోండ్లపల్లి కృష్ణయ్య, జటావత్ వెంకట్‌నాయక్, తిర్మలాపూర్ యాదయ్య, కృష్ణయ్యగౌడ్, గిరి గౌడ్ తదితరులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ వైఖరి ప్రజలకు అర్థమవుతుందని, మున్ముందు జరగనున్న ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని అన్నారు. డబుల్‌బెడ్ రూంలు ఇస్తానని హామీలు ఇస్తూ వాటిని నెరవేర్చకుండా ఉన్న ప్రభుత్వాలకు త్వరలోనే తెలంగాణ ప్రజలు చరమగీతం పాడుతారని ఈ సందర్భంగా వారు అన్నారు. అంతకుముందు మహిళల ఆటాపాటలు, పలువురి నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ రాంభాయికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అనిరుధ్‌రెడ్డి, తదితరులు

## విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**◆బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్**



విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న రాచాల

**మదనపురం, సెప్టెంబర్14, ప్రభాతవార్త:** విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వనపర్తి జిల్లా మదనపురం మండల కేంద్రంలోని సంగిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మరియు కేజీబీవీ ని సందర్శించి అక్కడి వసతులను పరిశీలించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక గురుకుల పాఠశాలలో నీటి కొరత చాలా తీవ్రంగా ఉందని 700 మందికి 40వేల లీటర్ల ట్యాంక్ మాత్రమే ఉందని ఆ నీరు ఉదయం కాలకృత్యాలకు మాత్రమే సరిపోతుందని, ఆ తరువాత విద్యార్థులు స్నానం చేయడానికి మరియు ఇతరత్రా అవసరాలకు కూడా నీరు లేకుండా పోని దుస్థితి ఉందని అన్నారు. ఈ విషయమై తల్లిదండ్రులు ప్రభుత్వ అధికారుల ఎన్నో సార్లు విన్నవించిన కూడా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఈ విషయమై రెండు సంవత్సరాల కిందట ఇక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయులు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారని అయిన నేటి వరకు సమస్య పరిష్కరించేందుకు చర్యలు చేపట్టకపోవడం పై ఎమ్మెల్యె పై మండిపడ్డారు. మదనపురం మండల కేంద్రం టలో తమ పోరాటాల ఫలాతంగా కేజీబీవీ కొత్త భవనం నిర్మించారని , భవన నిర్మాణం పూర్తయి ఆరు నెలలు కావస్తున్న నేటికీ ప్రారంభానికి నోచుకోలేదని అన్నారు. విద్యార్థుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని వారికోసం నిర్మించిన నూతన భవనాన్ని వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో నెలకొన్న నీటి సమస్యను వెంటనే తీర్చాలని లేనిపక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు మహేందర్ నాయుడు, కావలి మధులత, అంజన్న యాదవ్, హారతి, శేఖరనగౌడ్, తిరుపతయ్య, మన్నెంయాదవ్ పాల్గొన్నారు.

## వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఇండ్ల సమస్యలపై ఉద్యమిస్తాం

**◆సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్**

**మదనపురం, సెప్టెంబర్14 ప్రభాతవార్త:** నాడు నైజాం సర్కారు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం జరిగిందని అదే స్ఫూర్తితో ఉద్యమించి ఇండ్ల స్థలాలు ఇతర సమస్యలపై హక్కులను సాధించుకుంటామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్ అన్నారు. బుధవారం మదనపురం మండల కేంద్రంలో సీపీఎం పార్టీ మదనాపురం మండల కార్యదర్శి ఎస్.రాజు సదస్సుకు అధ్యక్షత జరిగిన సమావేశంలో ఎండి.జబ్బార్ మాట్లాడుతూ ఆనాటి పోరాటంలో మొదటి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. ఆ పోరాటంలో మగ్దూమ్ మైనుద్దీన్, బందగి, చాకలి ఐలమ్మ, బద్దంఎల్లారెడ్డి, మల్లు నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, పుచ్చలపల్లి సుందరయ్య ఇట్లా ఆనాడు కమ్యూనిస్టు పార్టీ నాయకులంతా తెలంగాణ సాయుధపోరాటంలో పాల్గొని దాదాపు 3000 గ్రామాలను విముక్తి చేసి 10లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడం జరిగిందని అన్నారు. ఆనాడు కూమ్యూనిస్టుల పోరాటంతో భూ పరిమితి చట్టాన్ని తీసుకొచ్చారని ఆ తరువాత సెప్టెంబర్ 17న తెలంగాణను భారత యూనియన్‌లో కలిపినట్లు ప్రకటించడంతో ఉద్యమాన్ని విరమించడం జరిగిందని అన్నారు. అట్లాంటి విరోచిత పోరాటంలో తెలంగాణలోని ప్రజలంతా కలిసికట్టుగా పోరాడాలని అలాంటి పోరాటాన్ని బీజేపీ లాంటి మతోన్మాద శక్తులు, ముస్లింలపై, హిందువుల విజయంగా చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. భవిష్యత్‌లో పేదల పక్షాన ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. ఈ సదస్సులో సీపీఎం పార్టీ మండల నాయకులు వెంకటరాములు, వెంకటేష్, చెన్నయ్య, విష్ణు, మణివర్ధన్, చిరంజీవి, మన్నెం, భగత్, హమాలి సంఘం నాయకులు గోపాల్, తిరుపతి, హమాలీలు పాల్గొన్నారు.

## రాజాపూర్ తహసీల్దార్‌గా రాంభాయి



**రాజాపూర్, సెప్టెంబరు14, ప్రభాత వార్త:** రాజాపూర్ నూతన తహసిల్దార్‌గా రాంభాయి బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో తహసిల్దార్‌గా విధు లు నిర్వహించిన శంకర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తహసిల్దార్‌గా వెళ్లినట్లు తెలిసింది. ఈ సందర్భంగా తహసిల్దార్ రాంభాయి వార్తతో మాట్లాడుతూ తాను ఉమ్మడి బాలానగర్ తహసిల్దార్‌గా విధులు నిర్వహించానని, జిల్లా కలెక్టరేట్‌లో తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న తాను రాజాపూర్ తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన్నట్లు తెలిపారు. మండల ప్రజలకు రెవెన్యూ పరంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా సత్వరమే పరిష్కరించేం దుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు సహకరించి రెవెన్యూ పరంగా సేవలు తీసుకోవాలని ఈ సందర్భంగా తహసిల్దార్ రాంభాయి కోరారు.

## కెజిబివి మరికల్‌కు వాటర్ క్యాన్ల వితరణ



**ధన్వాడ, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** ధన్వాడ మండల కేంద్రంలో కేజీబీవీ మరికల్ పాఠశాలకు గోటూర్ గ్రామానికి చెందిన సంజీవ పాఠశాలకు వాటర్ క్యాన్‌లను రాజ్యలక్ష్మి కెజిబివి మరికల్ యస్ఓ మరియు విద్యార్థులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి యస్ఓ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు ఉండవల్సి వారి కంటే అధికంగా ఉన్నందున వారికి తాగునీటికి మరియు వారి పుస్తకములువారి బట్టలు బద్రపర్చుకోవడానికి చాలా ఇబ్బంది కరంగా ఉన్నందున ఇట్టి విషయం గుర్తించి వాటర్ క్యాన్లు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గోటూర్ సంజీవ, శ్రీనివాస్ నాయుడు, యాదయ్య కిష్టాపూరం యంపిటిసి పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గోన్నారు.

## అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త

**గోపాల్‌పేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** మహిళలను టార్గెట్‌గా చేసుకొని మీకు భర్త చనిపోతే రూ.3లక్షల, బియ్యం ఇస్తారని మోస పూరిత మాటలు చెప్పి మహిళలను మోటర్‌సైకిల్ ఎక్కించుకొని ఎవ్వరు లేని నిర్మానుశ్య ప్రదేశానికి తీసుకొని వెళ్లి మహిళల దగ్గర ఉన్న బంగారం, డబ్బులు తీసుకొని వెళ్తున్నారని ఎస్ఐ నవీద్ తెలిపారు. కావున అపరిచత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని మీకు సమాచారం ఇస్తున్న ఫోటో వ్యక్తులు గమనిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**గోపాల్‌పేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండలం చెన్నూరు గ్రామ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టరును పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నవీద్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం చెన్నూరు గ్రామ సమీపంలోమండలపరిదిలోని తాడిపర్తి శ్రీశైలం అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండఇసుకను తరలిస్తుండగా సమాచారం మేరకు ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం కేసుకొని కేసు నమోదు చేసుకేన్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మొక్కల పర్యవేక్షణ గ్రామ పంచాయతీలదే



**పాన్‌గల్, సెప్టెంబర్14 ప్రభాతవార్త:** గ్రామాలలో తెలంగాణ కు హరిత హారం ద్వారా నాటిన మొక్కల పర్యవేక్షణ బాద్యత గ్రామ పంచాయితీల దేనని ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెంగళాయి పల్లి, కెతెపల్లి, తెల్లరాళ్లపల్లి, చిక్కేపల్లి, గ్రామాలలో ఏపీఓ కురుమయ్య తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాలలో రోడ్లకు ఇరువైపులా నాటి న మొక్కల చుట్టు పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించే పనులను పర్య వేక్షించారు. గ్రామ పంచాయితీ ట్యాంకర్ ద్వారా ఎప్పటికప్పుడు చెట్లకు నీరు పట్టాలని సూచించారు. గ్రామ సర్పంచ్ పంచాయితీ కార్యదర్శి లు మొక్కల పర్య వేక్షణ బాద్యతలు తీసుకోవాలన్నారు. వాచర్ల చేత చెట్లకు నీరు పట్టించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామపంచాయితీ కార్యదర్శులు, ఉపాధాహామి సిబ్బంది ఉన్నారు.